31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

మంగళవారం 07 జులై 2026 పేజీలు : 8

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి






**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 6 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచా రణ జరిపి సమస్యలను త్వరగా పరిష్క రించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అదేశించారు. సోమ వారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా -2లో



### బాధితుల సమస్యల

## తక్షణ పరిష్కారానికి చర్యలు

**జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 6 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నావ ని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 22 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. -2లో

### శాస్త్రీయ పద్ధతులతో

## మామిడి సాగు చేయాలి

- మామిడి సాగులో శాస్త్రీయ పద్ధతులు అవలం భించి నాణ్యమైన దిగుబడు లు సాధించాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్






**చురకలు విలేకరి, గొల్లపెల్లి, జూలై 6 :** మామిడి సాగులో ఆధునిక, శాస్త్రీయ పద్ధతులను రైతులు అవలంబించడం ద్వారా అధిక దిగుబడులతో పాటు నాణ్యమైన ఉత్పత్తులను సాధించవచ్చని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సోమవారం గొల్లపల్లి మండలం ఇబ్రహీంనగర్ (శ్రీరాములపల్లి)లో నిర్వహించిన జిల్లాస్థాయి మామిడి వర్క్‌షాప్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మామిడి పంటలో అధిక దిగుబడులు సాధించాలంటే శాస్త్రీయ సాగు విధానాలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. ఉద్యాన పంటల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఉద్యానవన శాఖ అధికారులు అందించే సాంకేతిక సూచనలు, శాస్త్రవేత్తల సలహాలను రైతులు సద్వినియోగం చేసుకుని సాగులో ఆధునిక విధానాలను అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మామిడి రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ శాస్త్రవేత్తల సూచనల మేరకు సాగు చేపడితే అధిక దిగుబడులతో పాటు నాణ్యమైన పంటను పొందవచ్చన్నారు. చెట్ల కొమ్మల కత్తిరింపులు, సమతుల్య ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, పురుగు మరియు వ్యాధుల నివారణ, కోత అనంతర నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రముఖ మామిడి శాస్త్రవేత్త డాక్టర్ భగవాన్ మాట్లాడుతూ మామిడి -2లో

### బాబు జగ్జీవన్ రామ్

## ఆశయ సాధనకు కృషి చేస్తాం

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, జూలై 6 :** బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టి, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం బాబు జగ్జీవన్ రాం వర్ధంతి సందర్భంగా ధర్మపురి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో విశిష్ట నాయకుడిగా, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తిగా నిలిచారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సమాన హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సామాజిక సమానత్వం, అభివృద్ధి దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్, మున్సిపల్ వైస్ -2లో

### ప్రణాళిక ప్రకారం చదవాలి..

## ఉన్నత స్థానాలకు ఎదగాలి





- మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని టీజీటీడబ్ల్యూయూఆర్జేసీ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ

చురకలు ప్రతినిధి, ఎల్లారెడ్డి పేట జూలై 06 : విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదవాలి.. ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని టీజీ టీడబ్ల్యూ యూ ఆర్జేసీ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టోర్ రూమ్ లో బియ్యం, పప్పులు, గుడ్లు ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు సిద్ధం చేసిన అన్నం, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు -2లో

## బాల్యవివాహ నిరోధక చట్టంపై అవగాహన



**చురకలు విలేకరి, కొడిమ్యాల,జూలై 6 :** కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బాల్యవివాహ నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు బాల్యవివాహాలకు దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ వహించాలని తెలిపారు. చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సఖి ప్రోగ్రాం నిర్వాహకులు ఎ. శారద విద్యార్థులు సోషల్ మీడియా వల్ల వచ్చే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. డిహెచ్ డబ్ల్యూ నిర్వాహకులు బి. స్వప్న లింగ నిర్ధారణ పరీక్ష, బాల్యవివాహాలపై వివరించారు. కే. గౌతమి డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ బి. భాస్కర్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో "ఆత్మ" సమావేశం



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 6 :** హుజురాబాద్ పట్టణంలోని రైతు వేదికలో సోమవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సమావేశం జరిగింది. సమావేశానికి వ్యవసాయ సహాయ సంచాలకులు సునీత హాజరయ్యారు.నూతన వ్యవసాయ పద్ధతుల గురించి,నూతన వంగడాలు, అంతర పంటల సాగు,ఎరువుల వాడకం,భూసార పరీక్షలు, ఆయిల్ పామ్ సాగు, పంటల్లో చీడపీడల నివారణ తదితర అంశాలపై క్షేత్రస్థాయి పరిశీలన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి భూమి రెడ్డి, వెటర్నరీ అధికారి విజయేందర్ రావు, రవళి, ఆత్మ చైర్మన్ సమ్మిరెడ్డి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## హుజరాబాద్‌లో వాకర్స్ శ్రమదానం



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 6 :** హుజురాబాద్ మునిసిపల్ పరిధిలోని సైదాపూర్ రోడ్‌లో ఎస్సారెస్పీ కెనాల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం శ్రమదానంతో ముళ్ళ పొదలను తొలగించారు. ముళ్ళ చెట్లు, చెట్ల కొమ్మలు, గుంతలు వాకర్స్‌కు అసౌకర్యంగా పరిణమించాయి.ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులకు సిబ్బందికి పలుమార్లు తెలిపినప్పటికీ పట్టించుకోక పోవడంతో వారే స్వయంగా రంగంలో కిటికీ శ్రమదానం చేశారు. ముళ్ల పొదలను, చెట్ల కొమ్మలను తొలగించి బురద ఉన్నచోట మొరంతో నింపారు. కెనాల్ వాకర్స్ సుమారు వందమంది నిత్యం వాకింగ్ కెనాల్ కట్టపై వాకింగ్ చేస్తారు. వాకర్స్ స్వయంగా ముందుకు వచ్చి రైతులకు, ఇప్పల నర్సింగాపూర్, కాట్రపల్లికి కెనాల్ మీదుగా వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు లేకుండా శ్రమదానంతో రోడ్డును బాగు చేశారు. మరికొన్ని పెద్దపెద్ద ముళ్ళ చెట్లు ఈదురు గాలులకు రోడ్డుపైకి వచ్చి ఇబ్బంది కలిగిస్తున్నాయని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి పూర్తిస్థాయిలో జెసిబితో ముళ్ళ చెట్లను తొలగించి వాకర్స్ కు వాకింగ్ చేసేలా సౌకర్యాలు కల్పించాలని వాకర్స్ నాయకులు మండల యాదగిరి, రవీందర్ రెడ్డి, రవీందర్రావు, బుచ్చి రాజం, మహేంద్ర చారి, పెద్దన్న చారి, సోము, కనుకయ్య, రాజు, ఇస్మాయిల్, మొగిలి, శ్రీకాంత్, శ్రీధర్ చారి, విజేందర్ తదితరులు విజ్ఞప్తి చేశారు.

# శాస్త్రీయ పద్ధతులతో...

**మొదటి పేజీ తరువాయి...** సాగులో అనుసరించాల్సిన శాస్త్రీయ విధానాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. చెట్ల కత్తిరింపులు, సమతుల్య ఎరువుల యాజమాన్యం, పురుగు-వ్యాధుల నియంత్రణ, మందుల పిచికారీ, నీటి నిర్వహణ, కోత అనంతర జాగ్రత్తలు, నిల్వ, మార్కెటింగ్ అవకాశాలు తదితర అంశాలను వివరించారు. ఈ సూచనలు పాటించడం ద్వారా నాణ్యమైన దిగుబడులతో పాటు రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి లత, ఉద్యానవన శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మామిడి రైతులు మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు

**మొదటి పేజీ తరువాయి....**చైర్మన్ ఇందరపు రామన్న, మార్కెట్ వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, సర్పంచ్ లు కసారపు బాల గౌడ్,దాసరి పురుషోత్తం, కౌన్సిలర్ లు ఒజ్జల లక్ష్మణ్, సంగి ఆనంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట సుధాకర్, జె సుముక్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి...** వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 68 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఇదివరకు ప్రజావాణి లో వచ్చిన 197 పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని లేని యెడల సంబంధిత జిల్లా అధికారి బాధ్యునిగా చేస్తూ మెమో జారీ చేయబడునని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## 13 వరకు జడ్పీఎస్ఎస్‌లో ఉచిత యోగా




చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జులై 06 : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జూలై 13 వ తేదీ వరకు ఎల్లారెడ్డిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత యోగ శిబిరం నిర్వహిస్తున్నట్లు యోగ మాస్టర్ రంజిత్ గురూజీ తెలిపారు, ప్రతి దినం సాయంత్రం 5:00 గంటల నుంచి 7:30 గంటల వరకు యోగ క్లాసులు నిర్వహిస్తారు,యోగలో నిష్ణాతులైన రెండు దశాబ్దాల అనుభవం గల రంజిత్ గురూజీ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కోసం సమగ్ర వ్యక్తిత్వ వికాసం కోసం యోగ అవసరమన్నారు ఈ యోగలో వ్యాయామం సూర్య నమస్కారాలు ప్రాణయామం అక్యూ ప్రెజర్ తో పాటు ధ్యానం నేర్పించబడును చక్కని రుచికరమైన అమృత ఆహారం కూడా ఏర్పాటు చేస్తామన్నారు ఆసనాలు చేయలేని పెద్ద వయస్సు వారు చదువురాని వారు క్రింద కూర్చోలేని వారు గర్భిణీ స్త్రీలు అధిక బరువు ఉన్నవారు రుచిగల ఆహారం తినేవారు 13 సంవత్సరాల నుండి వయోవృద్ధుల వరకు భార్య భర్తలు అందరూ ఈ కోర్సును సులభంగా చేయ గలుగుతారన్నారు ఎల్లారెడ్డిపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు బోయిని మహదేవ్ తో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు,

## ప్రణాళిక ప్రకారం చదవాలి.. ఉన్నత స్థానాలకు ఎదగాలి

**మొదటి పేజీ తరువాయి...** భోజనం చేస్తుండగా, వారితో జిల్లా కలెక్టర్ కూర్చొని.. మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం కోడిగుడ్లు, పాలు, ఇతర పదార్థాలపై ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ప్రతి విద్యార్థి ఒక ప్రణాళిక ప్రకారం చదవాలని సూచించారు. ఉత్తమ ప్రతిభ చూపి .. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉన్నత స్థానాలకు ఎదగాలని పేర్కొన్నారు.

## సర్ ఫామ్స్‌ను పరిశీలించిన తహసీల్దార్



చురకలు ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట జూలై 06: ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని 10 వ వార్డు లో బిఎల్ వో అంగన్వాడీ టీచర్ సుంకరి బాలనర్సమ్మ జిపివో కావ్యశ్రీలు కలిసి ఆదివారం ఓటర్ల సర్ ఫామ్స్‌ను పిలఫ్ చేయగా ఫిలఫ్ చేసిన ఫామ్స్ ను తహసిల్దార్ సుజాత పరిశీలిం చారు.సర్ఫాములను త్వరితగతిన పూర్తి చేయాలని బిఎల్ఓ ను ఆదేశించారు, ఈ సందర్భంగా తహసిల్దార్ సుజాత మాట్లాడుతూ మండల వ్యాప్తంగా బి ఎల్ ఓ లు పనితీరు సర్ పాముల ఫిలప్‌ను పరిశీలించినట్లు చెప్పారు, సర్ పాములను 2002 సంవత్సరం ప్రకా రం గా మనం ఆంద్ర ప్రదేశ్ రాష్ట్ర లో కరీంనగర్ జిల్లా పరిదిలో ఉన్నట్టు సర్ పామ్ లో నింపవలసి ఉండగా తెలంగాణ రాష్ట్రం రాజన్న సిరిసిల్ల జిల్లాని రాయడంతో వాటిని వారు సరి చేశారు, అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్లకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఫారం నంబర్ 6 ను అందజేశారు, అవార్డులో సర్ ఫామ్లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి ఫిలప్ చేశారు.

### శివ పరాశక్తి పీఠాధిపతులు

## మనోహర్ రాజు జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 06 :** ఎల్లారెడ్డిపేట మండలం రాఛర్ల బొప్పాపూర్ గ్రామంలోని శివ పరాశక్తి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ మనో హర్ రాజు గురూజీ జన్మదిన వేడుకలు సోమవారం పీఠం ఆవరణలో ఘనం గా భక్తిశ్రద్ధలతో జరిగాయి. గు రూజీ పుట్టినరోజును పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, శిష్యబృందం పీఠానికి తరలివచ్చారు. సుదూర ప్రాం తాల నుంచి విచ్చేసిన భక్తులు స్వామి వారికి విశేష అభిషే కాలు, అర్చనలు జరిపించారు. అనంతరం పీఠాధిపతులు మనోహర్ రాజు గురూజీని భక్తులు ఘనంగా సన్మానించారు. పూలమాలలు, శాలువాలతో గురువుగారిని సత్కరించి ఆయన ఆశీర్వచనాలు స్వీకరించారు. భక్తుల రాకతో శివ పరాశక్తి పీఠం ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

# నేరాల నియంత్రణలో, నేరాల ఛేదనలో సీసీ కెమెరాలు కీలకం

**-ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

**-జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 6 :** నేరాల నియంత్రణలో, నేరాల ఛేదనలో సీసీ కెమెరాలు కీలకమని,ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జగిత్యాల డీఎస్పీ పురుషోత్తంరెడ్డి అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ, నేరాల ఛేదనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలీసుశాఖ చేపడుతున్న కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా మల్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను సోమవారం డీఎస్పీ పురుషోత్తం రెడ్డి మల్యాల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సీసీకెమెరాలు ప్రతి గ్రామానికి ,ప్రతి కాలనీకి,ప్రతి వ్యాపార సంస్థకు అదనపు భద్రతను కల్పించే సమర్థవంతమైన సాధనంగా మారాయన్నారు. నేరాలను అరికట్టడంలో,నేరస్థులను గుర్తించి త్వరితగతిన పట్టుకోవడంలో సీసీ కెమెరాల ద్వారా లభించే దృశ్యాలు అత్యంత కీలకమైన ఆధారాలుగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ప్రతి గ్రామం,పట్టణంలోని ప్రధాన కూడళ్లు,రహదారులు,మార్కెట్ ప్రాంతాలు,వ్యాపార సముదాయాలు, రద్దీ ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం వల్ల నేరాలకు పాల్పడే వ్యక్తుల్లో భయాందోళనలు ఏర్పడి నేరాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని వివరించారు. రోడ్డు ప్రమాదాలు, చోరీలు, గొడవలు, జరిగే నేరాలు మరియు ఇతర సంఘటనల విచారణలో సీసీ కెమెరాల ఫుటేజీ కీలక సాక్ష్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత భద్రతతో పాటు తమ రక్షణ కోసం ప్రతి ఇల్లు, వ్యాపార సంస్థ, దుకాణం, అపార్ట్మెంట్ మరియు ఇతర ప్రాంగణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మల్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలు గ్రామ భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించి, వాటిని త్వరితగతిన ఏర్పాటు చేయడంలో విశేషంగా కృషిచేసిన గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు,దాతలు మరియు స్థానిక ప్రజలను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం స్ఫూర్తిగా మల్యాల మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని తమ గ్రామాలను మరింత సురక్షితంగా తీర్చిదిద్దాలని కోరారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే డయల్-100 లేదా సమీప పోలీస్‌స్టేషన్కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్కుమార్,ఎస్ఐ సందీప్,గ్రామసర్పంచ్ ,ఎంపీవో, పంచాయతీకార్యదర్శి,వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు,యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకొన్న పోలీసులు

**-మానవత్వంతో ప్రాణాలు కాపాడిన కానిస్టేబుళ్లకు ఎస్పీ అభినందనలు**







**చురకలు ప్రతినిధి,జగిత్యాల,జూలై 6 :** విధి నిర్వహణలో అప్రమత్తతతో రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి ప్రాణాలు కాపాడిన మల్యాల పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్స్ కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి, వేణులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డు ప్రకటించారు. ఆదివారం సాయంత్రం సమయంలో మల్యాల మండలం నూకపల్లి గ్రామ శివారులో రైల్వే ట్రాక్‌పై ఓ గుర్తుతెలియని వ్యక్తి గాయాలతో పడిఉన్నాడని డయల్-100 ద్వారా సమాచారం అందింది. వెంటనే స్పందించిన కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి,వేణు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మానసిక పరిస్థితి సరిగా లేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి తలకు తీవ్రగాయాలతో ట్రాక్‌పైనే పడిఉండటంతో ప్రాణాపాయం ఉందని గ్రహించారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా అతడిని ట్రాక్‌పై నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడడం పోలీసుల అత్యున్నత బాధ్యత అని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో స్పందించడం,మానవత్వంతో వ్యవహరించడం ప్రతి పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. నిబద్ధత, సేవా భావంతో పనిచేసిన కానిస్టేబుళ్ల సేవలు పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచుతాయన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రతిఇంటికి అందేలా చూస్తా

**-లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూలై (06) :** సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందెలా చుస్తానని జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం ఇబ్రహింపట్నం మండలం లోని సియం ఆర. యఫ్ లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి చెక్కులను అందచేశారు .ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా, వర్షకొండ, ములారాంపూర్, బర్దిపూర్, వేములకుర్తి, తిమ్మాపూర్, గొదూర్ గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ 18మంది లబ్ధిదారులకు రూపాయలు 6లక్షల 14వేల విలువైన అందజేసి ఎమ్మెల్యే మాట్లాడుతూ నియెజక వర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికిచేరెల చుస్తానని హమి ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు బద్దం గోఫి,కానుగంటి లస్య,సంఘం అమృత,ఉపసర్పంచ్ లు నాంపల్లి రమేష్,బర్మ మల్లయ్య,ముక్కెర సతిష్,నాయకులు ఎలాల ధశరథ్ రెడ్డి, నేమురి సత్యనారాయణ,నోముల లక్ష్మరెడ్డి,సున్నం సత్యం,మామిడి సురేష్ రెడ్డి,అసతి పెద్ద రాజం,గోఫిడి లక్పతి రెడ్డి నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఎర్దండి పురోహితుడి అదృశ్యం

**-ఇబ్రహింపట్నం పోలీసు స్టెషన్‌లో ఫిర్యాదు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (06) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని ఎర్దండి గ్రామంలో యువకుడు అదృశ్యం అయినట్లు ఇబ్రహింపట్నం ఎస్ ఐ నవిన్ కుమార్ సోమవారం తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎర్దండి గ్రామానికి చెందిన దోమకొండ ఓంకార్ శర్మ మనుమడు అయిన కులకర్ణి ప్రాణవ నరహరి (26) మెదక్ అనునతను గత ఐదు సంవత్సరాలుగా ఎద్దండి గ్రామంలోనీ అమ్మమ్మ వాళ్ళ ఇంట్లో ఉంటు గ్రామంలోని గంగామాత, రామాలయం టెంపుల్ లలో పురోహితం చేస్తున్నాడు. ప్రతిరోజు ఉదయం గంగామాత ఆలయంలో సాయంత్రం రామాలయంలో పూజలు చేసేవాడని రోజులాగే అదివారం రోజున సాయంత్రం సమయంలో రామాలయం టెంపుల్ లో పూజ చేయడానికి వెళ్లి తిరిగి ఇప్పటివరకు ఇంటికి రాలేదని అతని నాన్న దత్తాత్రేయ అనునతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

# సైడ్ వాల్ నిర్మాణం చెయ్యద్దు..!

**-జిల్లా కలెక్టర్,నీటిపారుదల శాఖ అధికారులకు**

**గంగనాల ఆయకట్టు రైతుల వినతి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (06) :** నిర్మల్-జగిత్యాల జిల్లా లో గోదవరి నది పైన మామెడ మండలం లోని పోన్ కల్ - ములరాంపుర్ ఇబ్రహింపట్నం మండలం లో నిర్మాణం చెసిన సదర్ మాటు క్రింద గంగనాల కు వచ్చే పాయలో సెడ్ వాలస (అడ్డుకట్ట)ను నిర్మాణం చెయ్యద్దని కోరుతు సోమవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, నిటిపారుదల శాఖ ఈఈ సురేష్ కు ఇబ్రహింపట్నం,మల్లపుర్ మండలం లోని 9 గ్రామలకు చెందిన రైతులు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా 6వేల ఎకరాలకు సాగునీటి సమస్య తలత్తకుండా చుడాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు తరి రామనుజం,తోట రమేష్,అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెళ్ళి మురళి,ఎల్ల శ్రీనివాస్ అయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు చిరస్మరణీయం

**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (06) :** బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు చిరస్మరణీయమని జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. సోమవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికీ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబుజగ్జీవన్‌రామ్ దేశ రాజకీయాల్లో విశిష్ట నాయకుడిగా,సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తిగా నిలిచారని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సమాన హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సామాజిక సమానత్వం, అభివృద్ధి దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ బిల్డ్‌థాన్‌కు ఎంపికైన ఫోల్డబుల్ ఎలక్ట్రిక్ సైకిల్

**-కోరుట్ల జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు IAS అధికారి ప్రశంసలు**




Government of Telangana
Department of School Education
CERTIFICATE OF APPRECIATION

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై 6 :** కోరుట్ల పట్టణానికి చెందిన పీయం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల (జెడ్ పిజిహెచ్ఎస్) విద్యార్థినులు తమ వినూత్న ఆవిష్కరణ తో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు.వారు రూపొందించిన "ఫోల్డబుల్ ఎలక్ట్రిక్ సైకిల్" ప్రాజెక్ట్ ప్రతిష్ఠాత్మక 'వికసిత్ భారత్ బిల్డ్‌థాన్' పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్,IAS,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్, సైన్స్ ఉపాధ్యాయులు చందా నాగరాజు సమక్షంలో విద్యార్థినులకు అధికారిక ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన"వోకల్ ఫర్ లోకల్" పిలుపునకు అనుగుణంగా రూపొందించిన ఈ ప్రాజెక్ట్, నిత్య జీవితంలో ప్రయాణ సౌలభ్యాన్ని పెంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా రూపుదిద్దుకుంది. తక్కువ ఖర్చుతో, సులభంగా మడతపెట్టుకునే విధంగా ఈ ఎలక్ట్రిక్ సైకిల్‌ను రూపొందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థినుల సాంకేతిక నైపుణ్యం, సృజనాత్మక ఆలోచనలు,హరిత ఇంధనంపై వారికి ఉన్న అవగాహనను డైరెక్టర్ నవీన్ నికోలస్ ప్రత్యేకంగా ప్రశంసించారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థినులు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.ఈ విజయంపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,స్థానిక ప్రజలు హర్షంవ్యక్తం చేస్తూ విద్యార్థినులను అభినందించారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై,06 :** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య అనిల్, స్థానిక కౌన్సిలర్ లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో విశేష పాత్ర పోషించడంతో పాటు,కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవానికి బాటలు వేసి దేశ వ్యవసాయ రంగ అభివృద్ధికి కీలకంగా కృషి చేశారని తెలిపారు. అనేక కీలక కేంద్ర మంత్రిత్వ శాఖలను నిర్వహించి, అనంతరం భారత ఉప ప్రధానమంత్రిగా సేవలందించారని గుర్తు చేశారు. ఇలాంటి మహానుభావుల వర్ధంతి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహించాలని,రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని వారి సేవలను స్మరించుకోవాలని పిలుపు నిచ్చారు.విద్య ద్వారానే వ్యక్తిగత, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని, యువత ఉన్నత విద్యను అభ్యసించి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చూపిన సేవామార్గంలో నడవాలని సూచించారు.

## కోరుట్ల వెటర్నరీ కళాశాలలో

# ప్రపంచ జూనోసిస్ దినోత్సవం నిర్వహణ



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై 6 :** పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యం లోని వెటర్నరీ కళాశాల, కోరుట్లలోని వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్ (వి సి సి)లో ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు అసిస్టెంట్ ప్రొఫెసర్, హాస్పిటల్ ఇన్‌చార్జ్ డాక్టర్ గోపాలకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువుల నుండి మనుషులకు మనుషుల నుండి జంతువులకు సంక్రమించే వ్యాధులనే జూనోటిక్ వ్యాధులని వివరించారు. 1885 జూలై 6న ఫ్రెంచ్ శాస్త్రవేత్త లూయీ పాశ్చర్ తొలిసారిగా పిచ్చికుక్క కాటుకు గురైన బాలుడికి యాంటీ రేబిస్ టీకా విజయవంతంగా అందించిన సందర్భంగా ప్రతి సంవత్సరం జూలై 6న ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఏడాది థీమ్ వన్ వరల్డ్, వన్ హెల్త్,ప్రైవేట్ జోనోసిస్ అని పేర్కొంటూ జూనోటిక్ వ్యాధుల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని చెప్పారు. రేబిస్ నివారణకు జంతువులకు సకాలంలో టీకాలు వేయించడం అత్యంత కీలకమని సూచించారు.డాక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ రేబిస్, లెప్టోస్పైరోసిస్, బ్రూసెల్లోసిస్,టాక్సోప్లాస్మోసిస్, క్షయవ్యాధి,సాల్మొనెల్లోసిస్,బర్డ్ ఫ్లూ వంటి జూనోటిక్ వ్యాధులు అత్యంత ప్రమాదకరమైనవని తెలిపారు.పశువులు,మేకలు,గొర్రెలు,కుక్కలు, పిల్లులు, పందులు,కోళ్లను పెంచేవారు, పెంపుడు జంతువుల యజమానులు, పశువైద్య సిబ్బంది, విద్యార్థులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వ్యాధిగ్రస్త జంతువుల మాంసం, సరిగా ఉడకని గుడ్లు, అపరిశుభ్రమైన పాలను తీసుకోకూడదని, అలాగే కుక్కలు, పిల్లులు, పాడి పశువులు, కోళ్లకు కాలానుగుణంగా వ్యాధి నిరోధక టీకాలు వేయించడం ద్వారా జంతువులు-మనుషుల మధ్య సంక్రమించే వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన జూనోటిక్ వ్యాధులపై అవగాహన ప్రదర్శనను అసోసియేట్ డీన్ సందర్శించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా 90కు పైగా కుక్కలు, పిల్లులకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేసి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శశాంక్, డాక్టర్ అతిథి లోకవ్య రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ విశాల్, డాక్టర్ మోహిత, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, వెటర్నరీ విద్యార్థులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్‌లో వైద్యశిబిరం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (06) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వనజ ఆధ్వర్యంలో తెలంగాణా మోడల్ స్కూల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.సిబ్బంది విద్యార్థులకు,వంటలు వండే సిబ్బందికి , సానిటరీ సిబ్బందికి సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు రక్త పరీక్షలు నిర్వహించారు.ముఖ్యంగా వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులు అయిన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్,విరేచనాలు,జలుబు,ఫ్లూ తదితర వ్యాధుల లక్షణాలు,నివారణ చర్యల గురించి విద్యార్థులు,ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈసందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన తాగునీరు తాగడం, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడడం, దోమల నివారణకు దోమతెరలు వాడడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని,జ్వరం వస్తే స్వీయ వైద్యం చేయకుండా వెంటనే ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలన్నారు.ఈ శిబిరంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయులు, హెల్త్ ఎడ్యుకేటర్ తులసి రమణ , ఎం ఎల్ హెచ్ పి గణేష్, ఏఎన్ ఎం లు,ఆశ లు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు గ్రామాలకు రక్షణ కవచం

**-డీఎస్పీ కె. పురుషోత్తం రెడ్డి**



**చురకలు విలేకరి ఎండపల్లి జులై 06 :** ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జగిత్యాల డీఎస్పీ కె. పురుషోత్తం రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంగ రమేష్ యాదవ్ డీఎస్పీకి స్వాగతం పలికారు.అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ, సీసీ కెమెరాలు గ్రామాలకు పోలీసుల రక్షణ కవచంలా పనిచేస్తాయని,నేరాల నియంత్రణతో పాటు దర్యాప్తులో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామంలో మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సహకారం అందించిన దాతలకు, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి సీఐ రాం నర్సింహా రెడ్డి, గొల్లపల్లి ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి, వెల్గటూర్ పోలీసు సిబ్బంది, గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులకు ఆహ్వానం

**చురకలు విలేకరి, మల్లాపూర్, జూలై 6 :** తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పోషన్ ద్వారా 2026-27 సంవత్సరానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరాఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీకాంత్ పేర్కొన్నారు. మొదటి పథకం ద్వారా కుట్టు మిషన్, రెండో పథకం చిన్న వ్యాపారం, మూడోపథకం కింద ఈ-బైక్, ఈ స్కూటి, మోటార్ బైక్ల వ్యాపారం కోసం 21-55 సంవత్సరాల వయస్సున్న వారు వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల వారు రూ.1,50,000లు లోపు ఉండాలన్నారు. క్రైస్తవ మైనార్టీల బలోపేతానికి ఉపాధి అవకాశం, స్కూటర్ పథకం అమలు చేయడం జరుగుతుంది. అభ్యర్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకొని హార్డ్ కాపీని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్తులు సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# డీజీపీ ఆదేశాల అమలుపై ఎస్పీ సమీక్ష

**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 06 :** తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్, ఐపీఎస్, ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశంలో జారీ చేసిన ఆదేశాల అమలు మరియు కంప్లయన్స్ పై ఈ రోజు నిర్మల్ జిల్లా పోలీసు క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ.జానకి షర్మిల జిల్లా పోలీసు అధికారులతో దృశ్య మాధ్యమం ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ,పెండింగ్ కేసుల దర్యాప్తు, మహిళలు,చిన్నారులకు సంబంధించిన కేసుల సత్వర విచారణ,సైబర్ నేరాల




నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, విజిబుల్ పోలీసింగ్, ట్రాఫిక్ నిర్వహణ, పెండింగ్‌వారెంట్ల అమలు, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిఘ ఫిర్యాదులపై తక్షణ స్పందన తదితర అంశాలపై చేపట్టిన చర్యలను ఎస్పీ సమీక్షించారు. డీజీపీ ఆదేశాలను జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఖచ్చితంగా అమలు చేయాలని,పెండింగ్ లో ఉన్న అంశాలను నిర్దేశిత గడువులో పూర్తి చేసి వెంటనే కంప్లయన్స్ నివేదికలను సమర్పించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా ప్రతి పోలీసు అధికారి కృషి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఈ దృశ్య మాధ్యమంలో జిల్లా ఎస్పీ.జానకి షర్మిలతో పాటు భైంసా అదనపు ఎస్పీ సాయి కిరణ్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, జిల్లాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రాగి జావా ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం

**-యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి**
**-వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్**

**చురకలు ప్రతినిధి,మంథని, జూలై 6 :** ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేందుకు రాగి జావా ఎంతగానో దోహదపడుతుందని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ పేర్కొన్నారు. సోమవారం మంథని పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యువ నిరుద్యోగి గాజుల సురేష్ ఏర్పాటుచేసిన రాగిజావను వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని సరికొత్త ఆలోచనలతో జీవితంలో ఎదిగేందుకు ప్రణాళికలు చేపట్టాలని పేర్కొన్నారు.యువత అనుకుంటే ఏదైనా సాధించవచ్చు అని, సొంతగా ఎదిగేందుకు పట్టుదల అవసరమని ఆయన తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగం ఒక్కటే జీవిత ఆశయం కాదని,జీవితంలో ముందుకెళ్లాలంటే ప్రణాళిక,కష్టపడే తత్వం ఉండాలని ఆయన సూచించారు.గాజుల సురేష్ పట్టుదలతో ఏర్పాటు చేసిన జావా పంపిణీ కార్యక్రమం నిజంగా హర్షించదగ్గదని ప్రశంసించారు.ఈ



కార్యక్రమంలో కాళేశ్వర దేవస్థాన చైర్మన్ మోహన్‌శర్మ,ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, ఉపాధ్యక్షుడు బర్ల సంపత్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వోల్లాల విజయ్ కుమార్, గంధం ఆంజనేయులు, వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్, మారం సత్యనారాయణ రెడ్డి, సిలివేరి రవీందర్, శ్రీనివాస్, దొరగొర్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ సాయంతో పేదలకు ఊరట

**-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జులై 06 :** ఆపత్కాలంలో ఆరోగ్యం బాగాలేక ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునే నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఊరటనిస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.సోమవారం ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయంలో ఆయన 26వ విడుత సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ,ముఖ్యమంత్రి సహాయ నిధి పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆపత్కాలంలో ఎంతో ఊరటనిచ్చే పథకమని అన్నారు. వైద్య చికిత్స కోసం అప్పుల పాలవకుండా అర్హులైన వారికి ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఇల్లంతకుంట మండలానికి సీఎంఆర్ఎఫ్ 26వ విడతలో 91 మందికి 26,17,000



రూపాయలు మంజూరు కాగా,వాటిని చెక్కుల రూపంలో అందజేస్తున్నామన్నారు.నియోజకవర్గ ప్రజల సంక్షేమం,అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు రావాలంటే నెలల తరబడి వేచి చూడాల్సి వచ్చేదని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారదర్శకంగా,సత్వరంగా చెక్కులు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు.ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు, ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు.బాధితులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎంపీడీవో శశికళ,తహసీల్దార్ సురేష్‌కుమార్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, కె.అంతగిరి,మామిడి రాజు,నేరెళ్ల విజయ్ గౌడ్,నవీన్ కుమార్ ,బొలవేణి రమేశ్,కాత మల్లేశం, మాధవరెడ్డి,వంచ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బాలికల పాఠశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆయన తరగతి గదిలో బాలికల ప్రతిభను పరీక్షించారు.పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలను గురించి బాలికలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా మధ్యాహ్న భోజన పథకం కింద అందిస్తున్న భోజనాలు, వంటల రుచుల గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలికలతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు.

## అమ్మ మీల్స్ ప్రారంభించిన వైస్ చైర్మన్




**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 06 :** ఈరోజు నిర్వహించిన అమ్మ మీల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ వైస్‌చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ,పేదలు,కార్మికులు,నిరుపేద ప్రజలకు తక్కువధరలో నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించడం,ఇటువంటి ప్రజాసంక్షేమ కార్యక్రమాలు సమాజంలో ఆహార భద్రతకు తోడ్పడతాయని,ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపు గోపి,ఆకుల రామకృష్ణ,రఫు,మాజీ కౌన్సిలర్లు ధర్మాజీగారి శ్రీనివాస్, సైండ్ల శ్రీధర్,ధర్మాజీ రాజేందర్,నాయకులు మూట సురేష్,అషు,అజీమ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరాములపేట సగర సంఘం అభివృద్ధికి టీచర్స్ చేయూత



**చురకలు విలేఖరి వీణవంక జూలై 06 :** శ్రీరాములపేట సగర సంఘం అభివృద్ధికి ముగ్గురు ప్రభుత్వ టీచర్స్ చేయూత నందించారు.గ్రామానికి చెందిన సగర (ఉప్పర)కులస్తులు ఇటీవల గ్రామంలో కమ్యునిటీహాల్ నిర్మించుకునేందుకు కొంత భూమిని కొనుగోలు చేశారు.ఆ స్థలం కొనుగోలు కోసం,సగరుల అభివృద్ధి కి తమ వంతు సహాయంగా గ్రామానికి చెందిన విద్యావంతులు, ఉపాధ్యాయులైన సగర కులానికి చెందిన దేవునూరి కుమారస్వామి సగర, దేవునూరి రఘు సగర, కుర్మిండ్ల సారయ్య సగర ముగ్గురు కలిసి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందుబాటులో ఉన్న సగర కమిటీ,బంధువులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సగర సంఘం కమిటీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి



**చురకలు విలేఖరి వీణవంక జూలై 06 :** వీణవంక మండలం చల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో లో ఖాళీగా ఉన్న ఫార్మసిస్ట్, మూడు ఏఎన్ఎం పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పిల్లి రవియాదవ్ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ బృందం స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు.గ్రామీణ మారుమూల ప్రాంతాలలో ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన ప్రైమెరీ హెల్త్ సెంటర్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా ఏ విధంగా పేద ప్రజలకు వైద్యాన్ని అందిస్తారని ప్రశ్నించారు. ముగ్గురు డిప్యూటేషన్ల మీద ఇక్కడి నుండి వేరే హాస్పటల్ వెళ్లి పనిచేస్తున్నారు. ప్రస్తుతానికి ఈ హాస్పిటల్ లో సరైన సిబ్బంది లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే జిల్లాలో అన్ని ప్రైమరీ సెంటర్లో ఖాళీగా ఉన్నటువంటి పోస్టు అన్నిటిని భర్తీ చేసి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సాల్మన్, బల్ల అజయ్, పొలు గణేష్, రాగుల వినయ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వన మహోత్సవ వేడుకలు

**-ముఖ్యఅతిథిగా వన్ టౌన్ 2 సిఐ అబ్జాలోద్దీన్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 6 :** గోదావరిఖని మార్కండేయ కాలనీలోని నారాయణ పాఠశాలలో జిఎం గోపాల్ రెడ్డి,ఏజీఎం చైతన్య రావు ఆదేశాలతో ఘనంగా వన మహోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ మన మహోత్సవం అంటే అడవి పండుగ భారతదేశంలో ప్రతి సంవత్సరం జూలై మొదటి వారంలో జరుపుకునే ఒక వారం రోజుల పాటు జరిగే చెట్లు నాటే పండుగచెట్లు నాటడం ద్వారా,ప్రకృతి సౌందర్యంపై అవగాహన కల్పించడం ద్వారా, తగ్గించడం,పునర్వినియోగించడం, పునఃచక్రీయం చేయడం అనే భావనలను ప్రోత్సహించే వాతావరణాన్ని పెంపొందించడం ద్వారా భూమాతను గౌరవించడం,ప్రేమించడం అనే భారతీయ సంస్కృతి వారసత్వాన్ని ప్రతిబింబించే ఒక గొప్ప సాంప్రదాయ భారతీయ పండుగ ఇది."వన" "మహోత్సవ్"అనే పదాలు సంస్కృత భాష నుండి ఉద్భవించాయి."వన" అంటే "అడవి","మహోత్సవ్" అనేది "మహా" "ఉత్సవ్"(పండుగ) అనే పదాల కలయిక.కాబట్టి "వన మహోత్సవ్" యొక్క అక్షరార్థం "ఒక గొప్ప అటవీ-పండుగ" అని గ్రహించవచ్చు. ఇది చెట్లు నాటడాన్ని ప్రధాన ఇతివృత్తంగా చేసుకొని ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయ సమాజం జరుపుకునే ఒక కార్యక్రమం అని అన్నారు.పాఠశాల ప్రిన్సిపల్ ఏ.రజిని మాట్లాడుతూ చెట్ల వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన పెంచడానికి,పర్యావరణ పరిరక్షణ ప్రయత్నాలలో ప్రజలను మరింత చురుకుగా పాల్గొనేలాప్రోత్సహించడానికి వన మహోత్సవం ఒక ముఖ్యమైన సందర్భం చెట్లను నాటడం ద్వారా, మనం వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో,పర్యావరణాన్ని పరిరక్షించడంలో మానవ శ్రేయస్సును పెంపొందించడంలో సహాయ పడగలము.తగ్గించడం,పునర్వినియోగించడం పునఃచక్రీయం చేయడం అనే అద్భుతమైన ఆలోచన, గ్లోబల్ వార్మింగ్‌కు సమాధానం ఇవ్వడానికి ప్రకృతిని పెంపొందించడానికి చేసే కృషితో నేరుగా ముడిపడి ఉంది. వన మహోత్సవం భూమాతను ప్రేమించే వారికోసమే కాదు, దాని గురించి తెలియని వారికోసం కూడా. ఎందుకంటే వారు కూడా మంచి పర్యావరణం, అందమైన వాతావరణం, ఆహ్లాదకరమైన శీతోష్ణ పరిస్థితుల మధ్య ఉన్న సహజ సమతుల్యతను ఆస్వాదించగలరు. ఈ పండుగను జరుపుకోవడం భారతదేశంలో, తద్వారా ప్రపంచంలో పచ్చదనం పెరగడానికి గణనీయంగా దోహదపడటంతో నేరుగా సంబంధం కలిగి ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఏ.రజిని తో పాటుగా కోఆర్డినేటర్లు శ్వేత, రవలి ప్రియ, ఏవో శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ లు జ్యోతి, రమాదేవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం చేసిన సేవలు చిరస్మరణీయం

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**చురకలు విలేఖరి వీణవంక జూలై 06 :** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, దేశభక్తుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను వీణవంక మండలం చల్లూరు గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హాజరై, డాక్టర్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారత దేశ సమగ్రత కోసం,'ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్' కల సాకారం కోసం డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని,ఆయన త్యాగం అజరామరం,"అని కొనియాడారు."దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు ఉండకూడదన్న ఆయన లక్ష్యం, నేడు మనం చూస్తున్న కశ్మీర్ విలీనానికి పునాది వేసిందన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పనిచేసిందని,ఆ దిశలోనే 370 ఆర్టికల్ రద్దు చేసిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్,జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,పుప్పాల రఘు,అడిచర్ల రాజు,ముత్యల రవీందర్,కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి ఉడుత కుమార్,అప్పని కొమురయ్య, వినోద్, రోజా, మాధవి,రమేష్ ,గోపి,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు అందరం కలిసి ఉందాం

**-ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ జర్నలిస్టులందరి హక్కు**

**-అన్ని జర్నలిస్టు సంఘాలకు సమాన అవకాశాలు కల్పించాలి**

**-కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే (హెచ్-143) వినతి**



**చురకలు ప్రతినిధి,సిరిసిల్ల, జూలై 06 :** ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన వేములవాడ ప్రెస్ క్లబ్ భవనాన్ని అన్ని జర్నలిస్టు సంఘాల సభ్యులు సమానంగా వినియోగించు కునేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (హెచ్-143) వేములవాడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు.అధ్యక్షులు కొలిపాక నరసయ్య,ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వేములవాడ ప్రెస్ క్లబ్ భవనం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ప్రభుత్వ నిధులతో నిర్మించబడిన జర్నలిస్టుల అందరి ఆస్తి అని పేర్కొన్నారు.ఈ భవనం ఏ ఒక్క జర్నలిస్టు సంఘానికి మాత్రమే పరిమితం కాకుండా,వేములవాడ ప్రాంతంలోని అన్ని జర్నలిస్టుల వృత్తిపరమైన అవసరాలు, సమావేశాలు ,శిక్షణా కార్యక్రమాలు,సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ కోసం ఏర్పాటు చేయబడిందని వినతిపత్రంలో పేర్కొన్నారు.ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏ ఒక్క సంఘానికే పరిమితం చేయకుండా, గుర్తింపు పొందిన వేములవాడ ప్రాంతం లోని అన్ని జర్నలిస్టు సంఘాల సభ్యులు ఎలాంటి వివక్ష లేకుండా వినియోగించు కునేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.జర్నలిస్టుల ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, సమానత్వం, వివక్ష రహిత విధానం అమలయ్యేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని టీయూడబ్ల్యూజే (హెచ్-143) విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సభ్యులు జితేందర్,ఉపాధ్యక్షులు సిహెచ్.దేవరాజు,విష్ణు,జబ్బార్,పంపరి నాగరాజు,ఫాహద్,జిల్లా రమేష్, కముటాల విజయ్,చౌటుపల్లి వెంకటేష్, షబ్బీర్,ఇమ్రాన్,అజర్‌లు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్ట



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 06 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామ శివారులో గల సాయిబాబా ఆలయంలో ఆదివారం దత్తాత్రేయ విగ్రహాన్ని ప్రతిష్టించారు ఈ సందర్భంగా అర్చకులు గత రెండు రోజుల నుంచి హోమం చేసి గ్రామంలో పురవీధుల గుండా స్వామి వారి విగ్రహాన్ని ఊరేగింపు తీశారు అనంతరం నవగ్రహ ప్రతిష్ట చేసి దత్తాత్రేయ విగ్రహానికి జలాభిషేకం దాన్యాదివాసం పుష్పాభిషేకం.పలాభిషేకం. చేశారు గ్రామస్తులు భారీ ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు 30 సంవత్సరాల క్రితం కీర్తిశేషులు ఏరే లచ్చయ్య ఆలయ నిర్మాణం చేయగా వారి కుమారుడు ఏరే నర్సయ్య ధర్మవ్వ దంపతులు ఆలయ ధూప దీప నైవేద్యాలు అర్చకునికి వేతనాన్ని సమకూరుస్తున్నారు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏరే కిషన్ వెన్నెల దంపతులు సమకూర్చారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# నూతన నియామకం





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 6 :** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన బద్రి దేవేందర్ పటేల్‌భారతీయ జనతా పార్టీ తెలంగాణ కార్మిక విభాగ రాష్ట్రజాయింట్ కన్వీనర్ గా నియమితులయ్యారు.భారతీయ జనతా పార్టీ తెలంగాణ కార్మిక విభాగంలో బద్రి దేవేందర్ పటేల్‌ని తెలంగాణ రాష్ట్ర జాయింట్ కన్వీనర్గా నియమించడం జరిగింది.ఈ సందర్భం గా తెలంగాణ బీజేపీ కార్మిక విభాగ రాష్ట్ర కన్వీనర్ అందె శ్రీనివాస్ చేతుల మీదుగా,అలాగే బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు సమక్షంలో నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భం గా బద్రి దేవేందర్ పటేల్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ అగ్రనాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, కార్మికుల సంక్షేమం, పార్టీ బలోపేతం, ప్రజా సేవ కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.ఈ నియామకానికి సహకరించి, తనను ప్రోత్సహించిన కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కి, బండి సంజయ్ కుమార్ కి, మురళీధర్ రావుకి,పార్టీ రాష్ట్ర మరియు జాతీయ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా, తనకు నిరంతరం అండగా నిలిచి ప్రోత్సహించిన పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు కర్ర సంజీవ రెడ్డి కి, జిల్లా, మండల, శక్తికేంద్ర, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ బద్రి దేవేందర్ పటేల్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.చివరగా, భారతీయ జనతా పార్టీ ఆశయాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు, కార్మికుల సమస్యల పరిష్కారానికి మరియు పార్టీ అభివృద్ధికి పూర్తి నిబద్ధతతో కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న జగిత్యాల ఎమ్మెల్యే దంపతులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 6 :** జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తన పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఆయన కుటుంబసమేతంగా శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆయన సతీమణి రాధిక స్వామివారి ఆశీస్సులు పొందారు.రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో,ఆయురారోగ్యాలతో ఉండాలని, జగిత్యాల జిల్లా మరింత అభివృద్ధి చెందాలని వారు శ్రీవారిని ప్రార్థించారు.

# దళితుల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి

**-అంబేద్కర్ ఆశలను కొనసాగించింది బాబు జగ్జీవన్ రామ్**
**-బాబు జగ్జీవన్ రామ్‌కు, ఘన నివాళులు**
**-కొంకటి లక్ష్మణ్ జాతీయ కార్యదర్శి ,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 6 :** బాబాసాహెబ్ అంబేద్కర్, భారత రాజ్యాంగాన్ని రాసి దేశంలోని దళిత అణగారిన వర్గాల ప్రజలతోపాటు అన్ని వర్గాల ప్రజలకు దిక్సూచిగా ఉంటే హక్కులను అమలు చేసింది భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ అని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ అన్నారు, బాబు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం గోదావరిఖని పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమం లో,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జిల్లా కార్యదర్శి ఇరుగురాల కృష్ణయ్య జిల్లా కో కన్వీనర్ ఆకునూరి బాల అంకుష్ లతో కలిసి బాబు జగ్జీవన్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు, బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ ఫలాలను దేశంలోని ప్రతి ఒక్క దళిత అనగారిన వర్గాలకు అందేలా బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎనలేనిదని అన్నారు.బాబు జగ్జీవన్ రావ్ చిన్నతనంలోనే, కేంద్ర మంత్రిగా దేశంలోనే 40 సంవత్సరాలు ఎంపీగా కొనసాగిన ఏకైక గొప్ప నాయకుడు అన్నారు,దేశ ప్రధాని కావలసిన జగ్జీవన్ రామ్ కేవలం కుల వివక్ష దళితుడు అన అన్న,కారణంగానే, ఆయనను ప్రధానమంత్రి కాకుండా అడ్డుకున్నారన్నారు జగ్జీవన్ రావ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపెల్లి జిల్లా కోకన్వీనర్ గజ్జల శశి భూషణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర కార్యదర్శి ఇరుగురాల కిష్టయ్య, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బొచ్చు శంకర్, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఎం ఏ కరీం,డి.ఎస్.పి జిల్లా మాజీ అధ్యక్షులు కనకం గణేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,జిల్లా నాయకులు బూడిద సమ్మయ్య, ఆకునూరి రాజయ్య, మడిపల్లి శ్రీనివాస్,పుల్లూరి,మహేందర్, ఇందారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్యే సంజయ్ జన్మదిన వేడుకలు

**-ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ**





**చురకలు విలేకరి, రాయికల్, జూలై 6 :** నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తూ,నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తూ సామాజిక,రాజకీయ సేవకులు గా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గుర్తింపు పొందారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్రావు అన్నారు. సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కేక్‌కట్ చేసి,ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాజికంగా కంటి వేద్యనిపుణులుగా యాభై వెయ్యిలకు పైగా ఆపరేషన్ లతో పాటు,దివ్యాంగులకు అనేక ఉపకరణా లను అందించినటువంటి గొప్ప వ్యక్తి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అని అన్నారు.సామజిక సేవకులుగా ఉన్న వారిని ప్రజలు రాజకీయాల్లోకి పిలిస్తే వచ్చారని ఆయనెప్పుడూ రాజకీయాలను కోరుకో లేదని ప్రజలుకోసం రాజకీయం లోకి వచ్చిన ఆయన నియోజకవర్గ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టార న్నారు.అభివృద్ధి ప్రదాత ఆయురాగ్యాలు ఐశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షి స్తున్నా అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఆత్మ చైర్మన్ కాటి పెల్లి గంగారెడ్డి, సింగిల్ విండోస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, సర్పంచులు చంద్రశేఖర్, తిరుపతి ,రవి, రాజేందర్,మల్లేష్, మోహన్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే రాజారెడ్డి,నాయకులు కోల శ్రీనివాస్, మరి పెల్లి శ్రీనివాస్ గౌడ్, బాపురపు నరసయ్య,సామల్ల వేణు, జోగిని పెల్లి తిరుపతి గౌడ్,పిప్పోజి మహేందర్ బాబు,మొకిద్,మాజీ సర్పంచులు బత్తిని రాజేశం,జక్కుల చంద్రశేఖర్,శ్రీనివాస్, మన్నె గుండ్ల నర్సయ్య,రవి,ముత్తన్న,అల్లే పురుషోత్తం, సంజీవ్, నర్సింగ్, శివ పాల్గొన్నారు.

# కొండగట్టు శ్రీఆంజనేయస్వామి ఆలయంలో జ్యేష్ఠాభిషేకం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 6 :** జగిత్యాల జిల్లా మాల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో జ్యేష్ఠ మాసాన్ని పురస్క రించుకుని సోమవారం జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పవిత్ర జలాలు, పాలు, పెరుగు, తేనె, నెయ్యి,పండ్ల రసాలతో పంచామృ తాభిషేకం నిర్వహించి స్వామివారిని విశేషంగా 108 కలశాలను అలంకరించారు.అనంతరం ప్రత్యేక పూజలు ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు.జ్యేష్ఠాభిషేక మహోత్స వాన్ని తిలకించేందుకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమం లో ఆలయ ఈఓఎస్ అంజనారెడ్డి మరియు అర్చకులు అధికారులు, అర్చకులు,వేద పండితులు, సిబ్బంది పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.



## నాణ్యతతో నిర్మాణపనులు పూర్తి చేయాలి



**చురకలు విలేకరి, మల్లాపూర్,జూలై 6 :** నూతనంగా నిర్మించే తెలంగాణ పబ్లిక్ సివిల్ పాఠశాలలో విద్యార్థుల మౌలిక వసతులను నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ఉషారాణి సూచించారు. సోమవారం మండలంలోని సాతారం గ్రామంలోని పాఠశాలను ఆమె సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనులను నిర్ణీత గడువులోపు నాణ్యతతో పూర్తి చేయాలని, పనులను స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి, సర్పంచ్ నారాయణ, ప్రధానోపాధ్యాయులు శేషగిరి, భూమేశ్వర్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చౌడలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన



**చురకలు విలేకరి,కొడిమ్యాల,జూలై 6 :** కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో చౌడాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, బోనాలకు కార్యక్రమానికి హాజరై అమ్మవారిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే సత్యం ను శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోగురి నాగభూషణ్ రెడ్డి, కొడిమ్యాల ఫ్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కడారి మల్లేశం, గడ్డం జీవన్ రెడ్డి, నేరెళ్ల మహేష్ బండ శ్రీనివాస్ రెడ్డి, గుడి మల్లికార్జున్ రెడ్డి కొందూరి రాజేష్, పర్లపల్లి ప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్, గాజుల అజయ్ మేకల మల్లేశం, అనుమాండ్ల అజయ్ రెడ్డి గోల్కొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పరామర్శ



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జూలై 6 :** గొల్లపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో బాధిత కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం పరామర్శించారు. మల్లన్నపేట గ్రామ వాస్తవ్యులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడమండ వెంకటి తల్లి సుగుణ ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మల్లన్న పేటకు చెందిన గాజుల గంగాధర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గట్ల సత్యం తల్లి నరసవ్వ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. గొల్లపల్లికి చెందిన వ్యాపారవేత్త ఎర్ర తిరుపతి, అన్నవేని లక్ష్మణ్ వారి కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. మాజీ మంత్రి వెంట సర్పంచ్ లు సిద్దెంకి లక్ష్మీ మల్లారెడ్డి, నవ్వ అంజయ్య, పార్టీ అధ్యక్షులు గొస్కుల జలేంధర్, ఆవుల సత్యం, కాంపెల్లి హన్మాండ్లు, మాధవ రావు, కిషన్, బాబు, ఆవారి చందు, లింగారెడ్డి, జలంధర్, నేరెల్ల గంగారెడ్డి, లింగారెడ్డి, వెంకటేష్, మల్లేశం, బుచ్చయ్య ఉన్నారు.

# తల్లిదండ్రులను పోషించని కుటుంబ సభ్యులపై ఫిర్యాదు

**-భూమి ఇప్పించాలని ఆర్డీవో ను వేడుకున్నా వృద్ధ దంపతులు**





**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 6 :** వృద్ధాప్యంలో ఉన్న తమను పట్టించుకోని కుమారుడు, కుటుంబ సభ్యులపై మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు హుజురాబాద్ ఆర్డీఓ కు సోమవారం ఫిర్యాదు చేశారు.హృదయ విదారకమైన ఈ సంఘటనలో బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రెక్కలు ముక్కలు చేసుకొని సాకి పెద్ద చేసిన తల్లిదండ్రులను కన్న కొడుకు కుటుంబ సభ్యులు పట్టించుకోక పోగా తండ్రి లేని మనుమలను సాకి, పెద్ద చేసి అప్పులు చేసి మరీ ఉన్నత చదువులు చదివించి అప్పుల పాలైన ఆ వృద్ధ దంపతుల మాటలు పలువురిని కదిలించి వేస్తున్నాయి.వృద్ధ దంపతుల విలువైన భూమిని కాజేసి నిర్లక్ష్యంగా వదిలివేసి మోసం చేసిన మనుమలు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. వృద్ధాప్యంలో ఆసరాగా ఉంటుందని కొనుగోలు చేసిన భూమిని మోసగించి నామిని అయిన తాతకు తెలియకుండా ఆ భూమి ముగ్గురు మనుమలు కాజేశారని,మనుమల నుంచి తిరిగి తన భూమి తనకు ఇప్పించాలని మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన ముషం వీరమల్లు, అతని భార్య ముషం బుచ్చి మల్లమ్మ హుజురాబాద్ ఆర్డీవోకు విజ్ఞప్తి చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ ఆర్డీఓ కార్యాలయానికి చేరుకొని తమ గోడును వెళ్లబోసుకున్నారు. వృద్ధాప్యంలో కన్న తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం, మోసగించి ఆస్తిని లాక్కోవడం చట్టరీత్యా నేరం అయినప్పటికీ, మన దేశంలో వృద్ధుల రక్షణ కోసం "తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల పోషణ, సంక్షేమ చట్టం ఉంది. ?ఈ చట్టం ప్రకారం బాధితులైన వృద్ధ దంపతులు ఫిర్యాదు చేసి న్యాయం పొందవచ్చునన్న ఆశతో ఆర్డీఓను కలిసేందుకు వచ్చారు. వృద్ధాప్యంలో తనకు అండగా ఉంటారనే నమ్మకంతో కొన్నేళ్ల క్రితం ఈ వృద్ధ దంపతులు వీరమల్లు,బుచ్చి మల్లమ్మలు రాంపూర్ గ్రామానికి సమీపంలో ఉండే జమ్మికుంట ప్రధాన రహదారికి రెండవ బిట్టు సర్వే నెంబర్ 170/బి లో 322.43 చదరపు గజాల ప్లాట్ ను కొనుగోలు చేసి ముషం వీరమల్లు నామినిగా ఉండి మనవళ్ళు ముగ్గురు ముషం ప్రదీప్, అరవింద్, ప్రశాంత్ పేరిట ఆస్తిని రిజిస్ట్రేషన్ చేశారు. కానీ ఆ ముగ్గురు తాతకు తెలవకుండా కొన్ని నెలల క్రితం రీ రిజిస్ట్రేషన్ ముగ్గరి పేరున మార్చి చేసుకున్నారని వీరమల్లు ఆరోపించారు. ఒరిజినల్ భూమి పట్టా కాగితాలు తన వద్దే ఉందని ఆయన తెలిపారు.8 ఏళ్లుగా తమను పట్టించు కోవడం లేదన్నారు.చిన్న మనవడు ముషం ప్రశాంత్ ను చదివించేందుకు రూ. 6,39,000 అప్పులు చేసి ఉన్నత చదువులు చదివించగా ప్రస్తుతం ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ గా కొనసాగుతూ తమను ఏనాడు పట్టించుకోవడం లేదన్నారు. తమకు తెలియకుండానే ముగ్గురు మనుమలు గుట్టు చప్పుడు కాకుండా రీ రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆ భూమిని తిరిగి తన పేరున మార్చాలని వీరమల్లు ఆర్డీఓ కు విజ్ఞప్తి చేశారు.ఆ ఆస్తి బదిలీని చెల్లనిదిగా ప్రకటించే అధికారం ఆర్డీఓ కు ఉందని,మనకు తెలియకుండా రీ రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమిని తిరిగి తమ పేరిట మార్చాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రశాంత్ చదువులకు చేసిన అప్పులను రూ.6,39,000తిరిగి చెల్లించేలా చూడాలని, నెలవారీ భరణం తల్లిదండ్రులను సంరక్షించని కొడుకు, సంపాదన కలిగిన మనవళ్ల నుంచి వృద్ధులకు నెలవారీ పోషణ ఖర్చులు ఇప్పించేలా ఆర్డీఓ ఆదేశాలు జారీ చేయాలని వారు ఆర్డీఓ కు ఇచ్చిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

# అన్నివర్గాల ప్రజల అభివృద్ధికీ కృషిచేస్తా



**- కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (06) :** అన్ని వర్గల ప్రజల అభివృద్ధి కీ కృషిచేస్తానని జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. మండలం లోని వేములకుర్తి గ్రామంలో పలువురి మహిళలను,ప్రజాప్రతినిధులను కలిశారు.పెద్దమాల సంఘం నూతనంగా ఏర్పాటు చేసుకున్న కమ్యూనిటీ షెడ్డును ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.అనంతరం గ్రామంలో ఎమ్మెల్యేను శాలువలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో పోతరాజు శివరాజం, ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య,మాజీ సర్పంచ్ బుదుత సుదర్శన్,నాయకులు సున్నం సత్యం, మాజీ ఉప సర్పంచ్ అసతి పెద్ద రాజం,మాలేపు లక్ష్మణ్, గుండ భవ్యశ్రీ,కారం ఇంద్రయ్య, దాసరి రంజిత్, కుంబల రాజం,కొత్తూర్ చిన్న నర్సయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# గురుకులాలపై పెరుగుతున్న నమ్మకం

**-స్పాట్ అడ్మిషన్లకు విద్యార్థులు.. తల్లిదండ్రుల భారీ స్పందన**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 6 :** పెద్దపల్లి జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల బాలురు మంథనిలో సోమవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీ కోసం స్పాట్అడ్మిషన్లు నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భారీ సంఖ్యలో హాజరై గురుకులాలపై పెరుగుతున్న విశ్వాసాన్ని చాటారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎడ్యుకేషనల్ పేరెంట్స్ అసోసియేషన్ (టిఇపిఎ) వ్యవస్థాపకుడు దార మధు మాట్లాడుతూ, స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా,మెరిట్ ఆధారంగా నిర్వహించారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన భోజనం, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని చెప్పారు.ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ గురుకులాల్లో నాణ్యమైన విద్య అందుతుండటంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్తోందని పేర్కొన్నారు. నాణ్యమైన విద్య, పోషకాహారం, సురక్షిత వసతి, ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో పిల్లలను గురుకులాల్లో చేర్పించేందుకు తల్లి దండ్రులు అధికఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఇపిఎ జిల్లా ఉపాధ్యక్షులు సుంచు మల్లేశం, పేరెంట్స్ బండెం రాజశేఖర్, కల్వల రమేష్, కోమటికుంట సతీష్, రాజు, తాండ్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్యామా ప్రసాద్ ముఖర్జీ సేవలు గొప్పవి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 6 :** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, మహనీయులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం చేసిన సేవలు, త్యాగం మరువలేనిదని బిజెపి నేతలు అన్నారు. హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపినేతలు మాట్లాడుతూ ఒకే దేశం,ఒకే జెండా, ఒకే రాజ్యాంగం ఉండాలనే లక్ష్యంతో అహర్నిశలు పోరాడిన గొప్ప దేశభక్తుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని, దేశ సమగ్రతను కాపాడటంలో శ్యామా ప్రసాద్ చేసిన పోరాటం,ప్రాణత్యాగం భారత రాజకీయ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.దేశ సమగ్రత కోసం, జమ్మూ కాశ్మీర్లో ప్రత్యేక రాజ్యాంగం ఉండకూడదని పోరాటం చేస్తూ 1953 జూన్ 23న ఆయన కస్టడీలో ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ కన్న కలలను , ఆశయాలను మోదీ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు.ఆ దిశలోనే ఆర్టికల్ 370రద్దు చేసి మోదీ ప్రభుత్వం ఆయన జన్మదిన వేడుకలు నిర్వహిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ జిల్లా కో కన్వీనర్ పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, పట్టణ కన్వీనర్స్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, సెంటర్ ఫిలిం బోర్డ్ మెంబర్ సబ్బని రమేష్, తూముల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, రిటైర్డ్ ఎంఈఓ వీరస్వామి, సీనియర్ నాయకులు గూటం అశోక్ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, నరాల రాజశేఖర్, యాంసాని శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో దరఖాస్తుల వెల్లువ




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 6 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం లో దరఖాస్తులు స్వీకరిస్తూ నిష్పక్షపాతంగా పరిశీలిస్తున్నట్లు మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్ తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సమస్యల పరిష్కారానికి కేంద్ర బిందువుగా నిలిచిందని దరఖాస్తుదారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపట్టిన సాదా బైనమాలపై పట్టాదారుల ఫోర్జరీ సంతకాలతో దరఖాస్తులు సమర్పిస్తున్న విషయమై కచ్చితంగా పరిశీలించి పట్టాదారులకు న్యాయం చేయాలని కోరుతూ ప్రజావాణిలో సమర్పిస్తున్న దరఖాస్తులపై న్యాయం చేయాలని కోరుతున్నారు. మంథని మండలం బిట్టుపల్లి, జిల్లెల్లపల్లి గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 56లోని 3 ఎకరాల 3 గుంటల భూమిపై ఫోర్జరీ సంతకాలతో సాదా బైనామ సమర్పించిన దరఖాస్తులను నిలిపివేయాలని కోరుతూ ఆధారాలతో సహా మహావాది సరోజినీ దేవి కుమారుడు సతీష్ కుమార్ ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించారు. అలాగే బిట్టుపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 68/1లోని 5 ఎకరాల 17 గుంటలు, 68/2లోని 4 గుంటల భూమి విషయంలో కూడా అన్ని రకాల ఆధారాలు సమర్పించినట్లు సతీష్ కుమార్ తెలిపారు.